## అంతర్ రాష్ట్ర ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం




**బిట్రగుంట, జనవరి 12 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బిట్రగుంట రైల్వే ఇంగ్లీషు మీడియం క్రీడా మైదానంలో లిటిల్ ఇంగ్లాండ్ ఫుట్‌బాల్ కప్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు జరిగే ఫుట్‌బాల్ పోటీలను గురువారం కాండ్ర యువనేస్తం వ్యవస్థాపకులు కాండ్ర సతీష్‌నాయుడు ప్రారంభించారు. క్రీడాకారుల పరిచయం అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత క్రీడలపై ఆసక్తి చూపాలని తద్వారా దృఢ శరీరం, మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా వుండాలని చెప్పారు. ఫుట్‌బాల్ క్రీడలకు పుట్టినిల్లు బిట్రగుంట అని ఈ క్రీడకు పూర్వవైభవం తెచ్చేందుకు అందరు ముందుకు వచ్చి ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి, యువనేస్తం సభ్యులు పీట్ల ప్రత్యూష్, జయంపు కనకయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతగానే కందిపప్పు సరఫరా - ప్రయోగాత్మకంగా వండి పరిశీలన



**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :** జిల్లాలోని 1513 చౌక డిపోల ద్వారా జనవరి నెలలో కందిపప్పు , బియ్యం , చక్కెర పంపిణీ చేయడం జరిగిందని , కొన్ని మీడియాల్లో నాసిరకం కందిపప్పు ఆఫ్రికా నుంచి సరఫరా చేస్తున్నారనే కథనాలు వెలువడడంతో వాటిపై జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా కాలనీల్లో దీనిపై కార్డుదారులతో చర్చించడం జరిగిందని జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. కోవూరు మండలం నేతాజీ నగర్ ప్రాంతంలో ఉన్న పలు రేషన్ కార్డుదారులతో గురువారం ఆయన స్వయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 438 మంది ఎండీయూల ద్వారా ఇంటింటికీ వీటిని సరఫరా చేయడం జరిగిందన్నారు. సివిల్ సప్లయిస్ కమిషనర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో, కాలనీల్లో కందిపప్పు తీసుకున్న కార్డుదారులతో మాట్లాడి, వారి దగ్గర నుంచి కొంచెం కొంచెం కందిపప్పు సేకరించి ప్రయోగాత్మకంగా వారి సమక్షంలోనే కుక్కర్ ద్వారా కందిపప్పును ఉడికించడం జరిగిందన్నారు. ఇది సక్రమంగా ఉడకడం పట్ల కార్డుదారులు కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్లు వారి వారి పరిధిలో కందిపప్పు తీసుకున్న కార్డుదారులతో స్వయంగా మాట్లాడి దానిని ప్రయోగాత్మకంగా వారి సమక్షంలోనే వండి నివేదికలను జాయింట్ కలెక్టర్‌కు పంపాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మండలంలో 47 షాపులకు సంబంధించి 22453 కార్డులకు వీటిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ నివేదికను జాయింట్ కలెక్టర్‌కు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సీఎస్‌డీటీ కృష్ణప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ని ప్రారంభించిన మంత్రి కాకాణి



**మనుబోలు, జనవరి 12 ప్రభాతవార్త** క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి దోహదపడతాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన మనుబోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం మాచిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సార్ క్రికెట్ టోర్నమెంట్‌ను మంత్రి కాకాణి ప్రారంభించి మాట్లాడారు. ఆటలో గెలుపోటములు సర్వసాధారణమని ఓటమిని కూడా అంగీకరించాలని ఆయన చెప్పారు. తాను సర్వేపల్లి నియోజకవర్గంలో రెండు సార్లు గెలిచిన విషయాన్ని ఈ సందర్భంగా కాకాణి గుర్తు చేశారు. మనుబోలులో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సంక్రాంతి ముందు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న మాచిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. స్వామి వివేకానందను యువకులు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. అమెరికాలోని చికాగోలో ఆయన అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నారన్నారు. ఆయన 39 సంవత్సరాలు బ్రతికి అందరికీ గుర్తుండిపోయే విధంగా ఆదర్శంగా నిలిచారని మంత్రి చెప్పారు. సేవానాదం ట్రస్ట్ ఫౌండర్, ఎస్సార్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకుడు మాచిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కష్టం వచ్చినా ధైర్యంగా నిలబడి లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. క్రికెట్ టోర్నమెంట్‌లో కాకుండా రియల్ లైఫ్‌లో ధైర్యంగా సమయస్ఫూర్తితో ముందుకు సాగాల ఆయన విజ్ఞప్తి చేశారు. మార్చిలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్యాంసుందర్‌రెడ్డికి పట్టభద్రులు ఓట్లు వేసి గెలిపించాలని సభలో విజ్ఞప్తి చేశారు. ముందుగా ఎస్సార్ టోర్నమెంట్ కప్‌ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సభలో సర్వేపల్లి ఇన్‌చార్జ్ కోడూరు కల్పలత, యూనివర్శిటీ ఆఫ్ ప్రాజెక్టు ఆఫీసర్ రాయల్ వంశీకృష్ణలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి, వైసిపి నాయకులు కోడూరు మీరారెడ్డి, ఎంపిపి గుండాల వజ్రమ్మ, ముని గిరీష్, నెట్‌కేఫ్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, వైసిపి నాయకులు ముంగర రవీందర్‌రెడ్డి, ఏడం మల్లికార్జునరెడ్డి, వల్లూరు హర్షవర్ధన్‌రెడ్డి, గుండాల ఆదినారాయణ, గుమ్మడి వెంకట సుబ్బయ్య యాదవ్, సర్పంచ్ చెవుడుగుంట ఏడుకొండలు, హెచ్‌యం డేవిడ్, సేవానాదం ట్రస్ట్ పి.మహేందర్‌రెడ్డి, భార్గవ్, లాజరస్ గిరి, వెంకట శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌సిఎన్‌జి స్టేషన్ ప్రారంభించిన ఏజీ,పీప్రథమ్

**నెల్లూరు,జనవరి12 ప్రభాతవార్త-విద్య** భారతీయ సిటీ గ్యాస్ డిస్ట్రిబూషన్(సిజీడి) పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న ఏజీఅండ్ ప్రీ పథమ్ రాష్ట్రంలో మొట్టమెదటి లిక్విఫైడ్ కంప్రెస్‌నేచురల్ గ్యాస్ స్టేషన్‌ను ప్రారం బిం చటం ఎంతో సంతోషంగా ఉందని సంస్థ ఎండి-సిఈఓ అభిలేష్ గుప్తా పేర్కొన్నారు. గురువారం నగరంలోని నిర్వహించిన విలేకరల సమావేశంలో ఆయన మాట్లాడుతు తమ తొలి స్టేషన్‌ను కడపలో ఉప ముఖ్య మంత్రి అంజాద్‌బాషా, ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డిల చేతులమీదుగా ప్రారంభించటం జరిగిందన్నారు. తమ స్టే షన్స్ ను రాష్ట్రవా ్యప్తంగా విత్రుతం చేయనున్నామన్నాఉ. ఇందులో భాగంగా రానున్న రోజుల్లో వినియోగదారుల సౌకర్యార్థం అన్నీ ప్రాంతాల్లో ఈ స్టేషన్స్ ప్రారంభిస్తామన్నారు. రానున్న రోజుల్లో 300 కుపైగా స్టేషన్స్‌ను అభివృద్ధి చేసి26లక్షల గ్రాహాలకు , 10వేలకు పైగా వాణిజ్య సముదాయాలకు,150కిపైగా పరిశ్రమలకు అదించేందకు కార్యాచరణ ప్రారంభించామన్నారు. రాబోయే 8 సంవత్సరాల్లో దీనిని విత్రుతంగా అభివృద్ధి చేయనున్నామన్నారు. రోజుకు 100 టన్నుల సహయవాయునవును సరఫరా చేసే సామర్థ్యంతో కడపలోని ప్లాంట్‌ను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో సిఎన్‌జి వినియోగాన్ని పెంచేందుకు, వాహ నదారులకు, గృహవినియోగదారులకు అవగామన కల్పించేందుకు కార్యక్రమాలు చేపడుతునా ్నమన్నారు. ప్రజలు తమను ఆదరించాలని ఆయన కోరారు.

## యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ క్యాలండర్ ఆవిష్కరణ



**వరికుంటపాడు జనవరి 12 ప్రభాతవార్త** యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ నెల్లూరు జిల్లా క్యాలెండర్‌ను జిల్లా ఉపాధ్యాక్షులు పోలుబోయిన ఉప్పుకొండయ్యయాదవ్ ఆవిష్కరించారు.గురువారం స్దానిక ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ నేతలుపాల్గొని ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించి అందరికి అందజేశారు. ఈ సందర్బంగా ఉప్పుకొండయ్యయాదవ్ మాట్లాడుతు యాదవ్‌లు విద్యా ,వ్యాపారం రాజకీయ రంగంలో ముందుకు తీసుకొని వెళ్లే లా కృషి చేస్తున్నామని అలాగే యాదవ్ ఎంప్లాయిస్ భవనంలో పేద పిల్లలకోసం అన్ని రకాల మౌళిక వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో యాదవ్‌నేతలు దొడ్ల మాల్యాద్రి,కాకు నాగేశ్వరరావు,వీర్ల నాగార్జున, కానిస్టేబుల్ రమణయ్య,మనోహార్,రాజు, మల్లికార్జున,హజరత్, వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గోన్నారు.



# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## మారాంరెడ్డిపల్లిలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

**సీతారామపురం జనవరి 12 ప్రభాతవార్త** మండలంలోని మారాంరెడ్డిపల్లి గ్రామంలో విరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. బాధితులు పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేశారు.తమకు న్యాయం చేయాలని ఎస్ఐని కోరారు.. ఈసందర్భంగా ఎస్ఐ కిషోర్‌బాబు సంఘటనకు సంబందించి వివరాలు స్దానిక విలేఖర్లకు తెలియజేశారు. విశ్రాంతి తీసుకునేటువంటి అరుగును మరియు నీడనిచ్చే చెట్లను తొలగించారని స్దానికులు సమాచారం ఇచ్చారని ఆయన తెలిపారు.గ్రామంలోని ఒకరికి చెందిన గెదెను జెసిబితో గుంతలోకి నెట్టి దానిపైన మట్టివేసి వెళ్లి పోయారని గ్రామస్తులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# యువకులకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్ఫూర్తి కావాలి




**మనుబోలు, జనవరి 12 ప్రభాతవార్త** రాష్ట్రంలోని యువకులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్ఫూర్తి కావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని అక్కంపేట గ్రామంలో గురువారం ఆ గ్రామ మాజీ సర్పంచ్ నారపరెడ్డి జాంబవతమ్మ అధ్యక్షతన జరిగిన ఎస్ఎస్ఆర్ ఫౌండేషన్ కార్యక్రమంలో మంత్రి కాకాణి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. వివేకానంద జయంతి సందర్భంగా అక్కంపేటలో ఎస్ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రారంభించడం చాలా ఆనందంగా వుందన్నారు. వివేకానందుడు దేశంలో అందరికీ స్ఫూర్తిగా నిలిచారని ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని సందర్భంగా మంత్రి చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు యువకులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. దావూస్ వెళ్లి అక్కడ పరిశ్రమలకు కావాల్సిన పెట్టుబడులను పారిశ్రామికవేత్తలతో మాట్లాడిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎర్ర తివాచితో స్వాగతం పలికేందుకు సిద్దంగా వున్నట్లు తెలిపారు. అక్కంపేటలో తండ్రి నారపరెడ్డి సీతారాంరెడ్డి పేరుతో కిరన్ ఎస్ఎస్ఎస్ ఫౌండేషన్ స్థాపించడం చాలా గొప్ప విషయమని కితాబు ఇచ్చారు. ఈ ఫౌండేషన్ ద్వారా నారపరెడ్డి సీతారామిరెడ్డి ఆత్మశాంతిస్తుందని ఆయన చిరంజీవిగా వుండిపోతారని మంత్రి చెప్పారు. భగవంతుడు ఆశీస్సులతో పాటు సీతారామిరెడ్డి దీవెనలు కూడా కిరణ్‌కుమార్‌రెడ్డికి వుంటాయని తెలిపారు. కిరణ్‌కుమార్‌రెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఫౌండర్, మాజీ సర్పంచ్, వైసిపి నేత నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిలు స్ఫూర్తి అని కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో ఇంజనీరింగ్ చదువుకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు దొరకక, ఉద్యోగాలు లేక నైపుణ్యత వుండి నిరుత్సాహంతో నిరుపయోగంగా వున్న వారి కోసం ఈ ఫౌండేషన్ స్థాపించేందుకు నా మొదటి అడుగు అని కిరణ్ తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ కొనసాగిస్తూ బాగా చదువుకున్న రైతు బిడ్డలు సాఫ్ట్‌వేర్ రంగాలలో నైపుణ్యత వుండి నిరుపయోగంగా వున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యత వుండి బాగా చదువుకొని ఎలాంటి ప్రోత్సాహం లేక నిరుద్యోగులుగా వుండిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారి కోసమే వారిలో నైపుణ్యత గుర్తించి కంపెనీలతో మాట్లాడి వారికి ఉద్యోగాలు ఇప్పించడం ఎస్సెస్సార్ ఫౌండేషన్ లక్ష్యమన్నారు. తనను సర్పంచ్ స్థాయి నుండి ఈ స్థాయికి తీసుకొచ్చిన మంత్రికి కిరణ్ ధన్యవాదాలు తెలిపారు.

ఐదారు కంపెనీలతో తమ ఫౌండేషన్ టైఅప్ చేసుకుందన్నారు. ఈ నెల 26 నుండి ఇంటర్వ్యూలు ద్వారా ఉద్యోగాలు ఇప్పించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ముందుగా మంత్రి కాకాణి, సర్పంచ్ నారపరెడ్డి జాంబవతమ్మలు జ్యోతిప్రజ్వలన చేశారు. అలాగే ఆమె కోడలు అఖిలరెడ్డి, కుమార్తె ఎర్రమాకు శైలజ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎస్ఎస్ఆర్ ఫౌండేషన్ లోగోను మంత్రి ఆవిష్కరించారు. ముందుగా కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రికి సచివాలయం వద్ద ఘనస్వాగతం లభించింది. డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భారత నిర్మాణ సేవా కేంద్రం ఆధ్వర్యంలో 12.50 లక్షలతో నిర్మించనున్న శిలాఫలక ఆవిష్కరణ, భూమి పూజలో పాల్గొన్నారు. ఎంపిపి గుండాల వజ్రమ్మ, వైసిపి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి, నెట్‌కాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, వైసిపి నాయకులు యం.సాయిమోహన్‌రెడ్డి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సురేష్, పంచాయతీరాజ్ డిఇ సూర్యచంద్రశేఖర్, హౌసింగ్ రవికుమార్, ఎపి ట్రాన్స్‌కో రవికుమార్, ఉపసర్పంచ్ పూండ్ల శ్రీహరిరెడ్డి, అంబటి శ్రీనివాసులురెడ్డి, వ్యవసాయ మండలి సభ్యులు చిట్టమూరు నర్సారెడ్డి, వైసిపి నాయకులు ఏడం మల్లికార్జునరెడ్డి, వల్లూరు హర్షవర్ధన్‌రెడ్డి, బద్దెవోలు సర్పంచ్ ఉగ్గుమూడి శశిరెడ్డి, కొండూరు రామచంద్రారెడ్డి, ఆవుల తులసీరామ్ యాదవ్, సచివాలయ సెక్రటరీ సుమతి, పంచాయతీ సెక్రటరీ అరవబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ నీలోఫర్,డిజిటల్ అసిస్టెంట్ మణికంఠ, అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మణ్, వైసిపి నాయకులు డి.వెంకట సుబ్బారెడ్డి, దండు అమర్‌రెడ్డి, చిల్లకూరు వెంకురెడ్డి, చేడిమాల ఆనంద్‌రెడ్డి, పోతుగంట షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు దిశా నిర్దేశం వివేకానంద



**నెల్లూరు అర్బన్, జనవరి 12, ప్రభాతవార్త:** యువతకు దిశా నిర్దేశం చేసిన గొప్ప మహనీయులు స్వామి వివేకానంద అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ కొనియాడారు. గురువారం మధ్యాహ్నం యువజన సర్వీసుల శాఖ నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాథ్, నగర మేయర్ పొట్లూరి స్రవంతి స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతిప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద గొప్ప ఉపన్యాసకులని తన ప్రసంగంతో ఎవరినైనా ఇట్టే కట్టిపడేసే చాతుర్యం కలవారన్నారు. వారు 125 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగోలో జరిగిన మహాసభలో ముందుగా తయారు చేసుకోకుండానే ఆంగ్లంలో ప్రియమైన సహోదరులారా అని సంబోధించడంతో మూడు నిమిషాల పాటు చప్పట్లతో సభా ప్రాంగణం దద్దరిల్లిపోయిందన్నారు. వారి ప్రసంగానికి అమెరికా ప్రజానీకి నీరాజనాలు పలికారన్నారు. వారు రామకృష్ణ మఠం స్థాపించి భారతీయ యువతకు ఒక దిశా నిర్దేశం చేశారన్నారు. వారు 39 సంవత్సరాల వయసులోనే తిరిగిరాని లోకాలకు వెళ్లి కీర్తి గడించారన్నారు. వారు చేసిన సేవలకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వం ఆయన జన్మదినం జనవరి 12వ తేదీని జాతీయ యువజన దినోత్సవంగా 1984వ సంవత్సరంలో ప్రకటించిందన్నారు. 1970 సంవత్సరంలో కన్యాకుమారి దక్షిణ దిశలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇటువంటి మహనీయుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర స్థాయి యువజన పోటీలలో నెగ్గిన విజేతలకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. స్వామి వివేకానందలో ఏకాగ్రతతో కూడిన జ్ఞాపకశక్తి, మంచి వాక్చాతుర్యం అనే రెండు ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. అమెరికా, యూరోపియా వంటి పలు పశ్చిమ దేశాలలో చాలా మంది స్వామి వివేకానంద ప్రసంగాల కోసం వేచి ఉండేవారన్నారు. నరేంద్రనాథ్ దత్త స్వామి వివేకానంద బాల్యంలో పేరని వారు బీఏ ఫైన్ ఆర్ట్స్ ఉత్తీర్ణులమయ్యారని, యోగా మెడిటేషన్‌లో ఖ్యాతి గడించారన్నారు. వారు రామకృష్ణ మఠం స్థాపించి భారతదేశమంతటా పర్యటించారని భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక ప్రపంచ నలుమూలలకు తీసుకెళ్లారన్నారు. ఇటువంటి జ్ఞానవంతులు, సైద్ధాంతికులు భారతదేశంలో ఉన్నారా అని మన దేశం వైపు ప్రపంచం మొత్తం చూసేలా స్వామి వివేకానంద చేశారన్నారు. సెట్నెల్ సీఈవో పుల్లయ్య, నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి మహేంద్రరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, ఎల్‌డీఎం శ్రీకాంత్ ప్రదీప్‌కుమార్, పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నాడు-నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయండి

**కలువాయి జనవరి 12 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు ద్వారా రెండో విడత చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజక్టు కో ఆర్డినేటర్ ఉషారాణి తెలిపారు. మండల విద్యాశాకా కార్యలయంలోని క్లష్టర్ రిసోర్ స పర్సన్‌లో ఆఫీస్ సిబ్బందితో మన బడి ,నాడు-నేడు అభివృద్ధి పనుల పురోగతి అదే విధంగా చేపట్టిన అభివృద్ధి పనుల స్దాయి చిత్రాలు ఎంత వరకు గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పూర్తి చేశారని ఈ విషయంపై రివ్యూ నిర్వహించారు.అదే విధంగా ట్రైనీ కలెక్టర్ వి. విద్యాధరి మండల పరిషత్ కార్యాలయంతో పాటు విద్యాశాఖ కార్యలయాన్ని సందర్శించారు. క్లష్టర్ రిసోర్స్ పర్సన్‌లు కార్యాలయం సిబ ్బంది జాబ్ చార్ట్ గురించి అడిగి తెలుసుకున్నారు.బడిబయట పిల్లల్ని నూరు శాతం బడిలో నమోద చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో డ్వామా ఏపిడి నిర్మలాదేవి,ఎంపిడిఒ నారాయణరావు,ఎంఇఒ ఎం బాలకృష్ణారెడ్డి,సిఆర్‌పిలు పాల్గోన్నారు.

## ఆదూరుపల్లిలో డియస్పీ విచారణ

**చేజర్ల,జనవరి12ప్రభాతవార్త:** చేజర్ల మండలం ఆదూరుపల్లిలో ఎస్సీ,ఎస్టీ కేసు విషయమై ఆత్మకూరు డియస్పీ కోటారెడ్డి గురువారం విచారణ జరిపారు. గ్రామానికి చెందిన యర్రగుంట పెంచలయ్య దౌర్జన్యం చేసినట్లు ఫిర్యాదు అందిందని ఫిర్యాదు మేరకు విచారణ జరిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేజర్ల ఎస్ఐ మరిడినాయుడు ఉన్నారు.

## పండ్లతోటల పెంపకంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



**ఉలవపాడు,జనవరి12,ప్రభాతవార్త** మండలంలో మామిడి తోటల పెంపకంలో పురుగు నివారణ కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన అధికారులు విజ్ఞప్తి చేశారు.గురువారం చాకిచెర్ల ఆర్‌బికె పరిధిలో రైతులతో సమావేశం నిర్వహించారు.మామిడి పూత,పిందె రాలుట గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పండు ఈగ నివారణకు మైథిల్ యూజినల్ అబ్యుల్యూట్ఆల్కహాల్ 2:1 నిష్పత్తిలో ద్రావణాన్ని తయారు చేసుకుని చల్లాలని విజ్ఞప్తి చేశారు.ఈగబుట్టలు రైతులు తయారు చేసుకోవచ్చునని చెప్పారు.ఈ కాలంలో వచ్చే తేనెమంచు పురుగు,బూడిద తెగులు అరికట్టుకోవడం రైతులు తక్షణమే చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో రైతులకు పలు సూచనలు,సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి బి.జ్యోతి,ఆర్‌బికె సిబ్బంది యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యతను, సౌభ్రాతత్వాన్ని కాపాడాలి



**వెంకటాచలం, జనవరి 12, ప్రభాతవార్త:** దేశం భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, దేశ సమైక్యత, సౌభ్రాతత్వాన్ని కాపాడడంలో యువత భాగస్వాములు కావాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా వెంకటాచలంలోని సరస్వతినగర్ వద్ద ఉన్న అక్షర విద్యాలయంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ దేశభక్తి పారాయణుడు స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని మహనీయులు చేసిన సేవలను గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. నేటి తరం విద్యార్థులే రేపటి పౌరులని ప్రతి ఒక్కరూ జాగృతమైన లక్షణాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యం సాధించే వరకు నిరంతరం కృషి చేయాలని వివేకానంద పిలుపునిచ్చారన్నారు. ఆయన పిలుపును ప్రతి ఒక్కరు అర్థం చేసుకుని స్వామి వివేకానంద సూక్తులు గుర్తుంచుకుని జీవితంలో ఆచరించాలన్నారు. నేటి యువత పాశ్చాత్య వ్యామోహం, సినిమా, టివి రంగంలో వస్తున్న మార్పుల పట్ల ఆకర్షితులు పెడదోవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనమంతా భారతీయులం.. జన్మనిచ్చిన తల్లిని, జన్మభూమిని, మాతృబాషను, మాతృదేశాన్ని గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన భవిష్యత్తు మన నడవడికపై ఆధారపడి ఉందని, నేటి విద్యార్థులు, టీవీలకు, సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు. చదువు చెప్పిన గురువులను ఎప్పుడూ మరిచిపోరాదని, పెద్దలను సమాజంలో గౌరవించాలని, పశుపక్షాదులు సైతం భక్తితో నమస్కరించుకుని ప్రకృతిని ఆరాధించడం మరచిపోరాదన్నారు. భారతీయ సంస్కృతి, మన దేశ ఆధ్యాత్మిక సంపద గొప్పదనాన్ని, సనాతన ధర్మం గురించి చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు స్వామి వివేకానంద అని, వారి జీవితాన్ని పాఠంగా ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సూచించారు. అక్షర విద్యాలయంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను, వివేకానంద శూక్తులను ఎంతో ఆసక్తిగా తిలకించారు. అనంతరం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థులు నిర్వహించిన బోగి మంటలు కార్యక్రమంలో వెంకయ్యనాయుడు పాల్గొన్నారు. వెంకయ్య నాయుడు సతీమణి ఉషమ్మ, అక్షర విద్యాలయ అకడమిక్ డైరెక్టర్ కుముద, ప్రిన్సిపాల్ ప్రియాజాకబ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు వాహనాలు ఢీ-ఒకరికి గాయాలు



**ఉదయగిరి జనవరి 12 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలో మాసాయిపేట దగ్గర ఎదురురెదుగా వస్తున్న రెండు వాహనాలు ఢీకున్న ఘటనలో ఒకరికి గాయాలు అయ్యాయి. వివరాలలోకి వెళితే మా సాయిపేట నుండి సున్నంవారిచింతల వైపు వెళుతున్న టాటామ్యాజిక్‌ను సున్నంవారి చింతల నుండి ఉదయగిరి వైపు వస్తున్న మాసాయిపేటకు చెందిన ఒక వ్యక్తికి ప్యాసింజర్ ఆటో బస్సును తప్పించే ప్రయత్నంలో ఎదురుగా వస్తున్న టాటా మ్యాజిక్‌ను ఢీకుంది. ఈ ప్రమాదంలో టాటామ్యాజిక్ ముందు భాగంగా పూర్తిగా ద్వంసం కాగా దెబ్బతిన్న ఆటోలోని ఒక్కరికి గాయాలు అయ్యాయి. సంఘటనా స్దలానికి చేరుకున్న స్దానికులు గాయపడ్డ వ్యక్తిని చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కలువాయి వాసి పెంచల ప్రసాద్‌కి డాక్టరేట్



**కలువాయి జనవరి 12 ప్రభాతవార్త:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అద్యాయనశాఖలో " వందేళ్లకథకు వందనాలు- అనుశీలన " అనే అంశంపై సిద్దాంత గ్రంథం సమర్పించినందుకు కలువాయి వాసి మల్లా పెంచలప్రసాద్‌కు వర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ పిహెచ్‌డి సిద్దాంత గ్రంధానికి పర్యవేక్షకులుగా ఆచార్యపేట శ్రీనివాసులురెడ్డి వ్యవహారించారు. పెంచలప్రసాద్ డాక్టరేట్ అందుకోవడం పట్ల కలువాయి వాసులు హర్షం వ్యక్తం చేశారు. పెంచల ప్రసాద్ అనేక పరిశోధనా పత్రాలను వివిధ పత్రికలలో కూడా ప్రచరించారు. అదే విధంగా అనే జాతీయ అంతర్జాతీయ సదస్సులలో వివిధ అంశాలమీద పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఈ సందర్బంగా అద్యాపకులు పరిశోధక విద్యార్దులు ఆయనను అభినందించారు. తిరుపతిలో ఆయనకు ఈ అవార్డు ప్రధానం చేశారు.

## విద్యార్దులకు బహుమతి ప్రధానం



**బుచ్చి జనవరి 12 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో స్వామి శ్రీవివేకానంద 160 వ జయంతి సందర్బంగా విదా ్యర్దులకు, విద్యార్దుల తల్లిదండ్రులకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి పాఠశాల కరస్పాండెంట్ నేతల నూతల శ్రీదర్ బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు నేటి తరం స్వామి వివేకానందను సూ ్ఫర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో విద్యార్దులు, విదా ్యర్దుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## హత్య కేసులో 9 మందికి జీవిత ఖైదు

**అల్లూరు, జనవరి 12 ప్రభాతవార్త:** అల్లూరు మండలం వెలిచర్ల గ్రామానికి చెందిన కోవూరు రామయ్య హత్య కేసులో 9 మందికి జీవిత ఖైదు విధిస్తూ గూడూరు కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. 2013 సంవత్సరంలో కోవూరు రామయ్య హత్య కేసులో పది మంది ముద్దాయిలుగా అదే గ్రామానికి చెందిన వారిని పోలీసులు అరెస్ట్ చేయగా వారిలో 9 మందికి జీవిత ఖైదు విధిస్తూ గూడూరు కోర్టు తీర్పు ఇచ్చింది. ముద్దాయిలలో ఒకరు చనిపోయారని గూడూరు కోర్టుకు హాజరైన అల్లూరు ఎస్ఐ శ్రీనివాసులరెడ్డి తెలిపారు.

## అల్లూరులో జాబ్‌మేళా




**అల్లూరు, జనవరి 12 ప్రభాతవార్త:** అల్లూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-సీడప్ ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఎపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీదేవి మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జాబ్‌మేళాకు 55 మంది హాజరుకాగా అందులో 33 మంది యువతకు గ్రీన్‌టెక్ ఇండస్ట్రీ నాయుడుపేట శ్రీసిటీ, శ్రీరామ్ సిటీ నెల్లూరు తదితర కంపెనీలలో ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, పి.కిరణ్మయి, సుగుణమ్మ, లలిత, భవానీ శంకర్, అధికారులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద బోధనలు అనుసరణీయం



**కావలి, జనవరి 12 ప్రభాతవార్త:** స్వామి వివేకానంద బోధనలు అనుసరణీయమని, ప్రతి ఒక్కరు ఆయన ఆశయాల బాటలో పయనించాలని రాష్ట్రీయ స్వయం సేవక్ నేతలు పిలుపునిచ్చారు. కావలి పట్టణం వివేకానంద పార్కులోని వివేకానంద విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నేతలు మాట్లాడారు. స్వామి వివేకానంద గొప్పతనాన్ని కొనియాడారు. ప్రపంచంలోనే భారతదేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాదర్తి సుబ్బారావు, చలపతిరావు, స్వయం సేవక్ సంఘ్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా సిద్ధంరెడ్డి

**మర్రిపాడు, జనవరి12ప్రభాతవార్త:** మండలంలోని చిలకపాడు సర్పంచ్ సిద్ధంరెడ్డి రమామహోహన్‌రెడ్డి తన సొంత నిధులను వెచ్చించి పొలాకు బాట వేయించారు. గురువారం ఆమె తన సొంత నిధులు లక్ష రూపాయలను వెచ్చించి పొలాలకు వెళ్ళేందుకు బాటకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను కొట్టించి, రోడ్డుకు రిపేర్లు చేయించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా శెట్టి సముద్రం పొలాల్లోకి వెళ్ళేందుకు బాట సరిగా లేక అన్నదాతలు నానా తంటాలు పడుతున్నారని ఈ విషయాన్ని గమనించి తాము తమ సొంత నిధులను వెచ్చించి బాటను ఏర్పాటు చేశామన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయన ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను చేయగలుగుతున్నా మన్నాని, ఆయన ప్రనోత్సాహంతోనే తాము ఈ ప్రజా సేవ చేయగలుగుతున్నా మన్నారు. మాకు ఎల్లవేళలా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి, పెద్దలు రాజమోహన్‌రెడ్డి ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయన్నారు. ఈ విధంగా రైతులకు అండగా నిలబడడంతో రైతులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కలువాయి ఎంఇఓగా బాలకృష్ణారెడ్డి

**కలువాయి జనవరి 12 ప్రభాతవార్త :** కలువాయి మండల విద్యాశాఖాధికారిగా ఎం .బాలకృష్ణారెడ్డి గురువారం బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు విద్యాశాఖ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



**అనంతసాగరం, జనవరి12ప్రభాతవార్త:** క్రీడలతో మానసిక ఉల్లాసం, దేహదారుఢ్యం, క్రమశిక్షణ, మానసిక ప్రశాంతత చేకూరుతుందని అనంతసాగరం మంల అభివృద్ధి అధికారి ఎ.మధుసూధన్‌రావ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలో గురువారం వైసిపి నాయకులు బట్రెడ్డి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర ఏనమెంట్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నాయకులు బ్రటెడ్డి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 13వ తేదీ ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించామన్నారు. యువత క్రీడలపై ప్రత్యేక శ్రద్ధచూపాలని వారిని ఆటల్లో , క్రీడల్లో ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ ఎ.వి.రమణయ్య, డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్, ఎస్ఐ సంతోష్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు అల్లంపాటి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ బుర్రా శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలపై మితిమీరిన ప్రభుత్వ జోక్యం




**నెల్లూరు అర్బన్, జనవరి 12, ప్రభాతవార్త:** తిరుమలలో అద్దె గద్దెల పెంపునకు నిరసనగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారతీయ జనతా పార్టీ ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బిజేపీ కిసాన్ మోర్చ జాతీయ ఉపాధ్యక్షులు సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేందర్‌రెడ్డి జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న జగన్ సర్కార్ క్రిస్టియన్ ముఖ్యమంత్రిగానే పాలన చేస్తున్నారని, రాష్ట్రాలలో దేవాలయాల మీద దాడులు జరిగిన దోషులను అరెస్టు చేయలేదన్నారు. ఇప్పుడు తాజాగా జగన్ సర్కార్ నియమించిన టీటీడీ బోర్డు వంద రూపాయలు, 500 రూపాయలు ఉన్న అద్దె గదులను రూ.1700 నుంచి రూ.2200 వరకు పెంచడం దారుణమని పేర్కొన్నారు. జగన్ సర్కార్ హిందూ వ్యతిరేక విధానాలను అనుసరించడాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, అతనికి ప్రజలు బుద్ధి చెప్పే సమయం అవుతుందని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిడతల రమేష్, మారం విజయలక్ష్మీ, రఘునాథరాజు, రాజేశ్వరమ్మ, ఎర్ర బాలు, రాజేశం వంశీ, బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాపూరు మండల సర్వసభ్య సమావేశం

**రాపూరు, జనవరి 12 ప్రభాతవార్త:** రాపూరు మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం మద్యాహణం 12.30 గంటలకు నిర్వహించనున్నట్లు యంపీడీఓ ఆమోష్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి ఆధ్యక్షతన నిర్వహించే సమావేశంలో మండలంలోని వివిధ అభివృద్ధి పనులపై చర్చ, చేపట్టాల్సిన పనులపై శాఖల వారీగా చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అందరూ యంపీటీసిలు, అన్ని గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని ఆయన కోరారు. యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి ఆధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి హాజరు కానున్నట్లు ఏమ్మెల్యే కానున్నట్లు ఎమ్మెల్యే కార్యలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## రాపూరులో ఉపాధి పనులపై సోషల్ అడిట్ గ్రామ సభ



**రాపూరు, జనవరి 12 ప్రబాతవార్త:** రాపూరు మండలంలో 2021..2022లో జరిగిన ఉపాధి హామీ పధకం పనులపై గురువారం మండల పరిషత్ కార్యలయంలో ఆవరణలో సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్బంగా మండలంలోని 21 గ్రామ పంచాయితీల పరిధిలో రూ. 27 కోట్లతో జరిగిన ఉపాధి పనులపై తనిఖీ బృందం చేసిన అడిట్‌లో వెల్లడైన వివరాలను సభలో వివరించారు. ఈ సందర్బంగా పలు గ్రామాలలో జరిగిన రోడ్ల పనులలో లీడ్ నమోదు సరిగా లేనట్లు గుర్తించి ఇందుకు సంబందించిన పత్రాలను 10 రోజులలో సమర్పించాలని సూచించారు. అలాగే అవెన్యూ ఫ్లాంటేషన్‌లో పెద్ద ఎత్తున చెట్లు చనిపోయినట్లు గుర్తించారు. ఈ సామాజిక తనిఖీలో కందుకూరు ఎ.పి.డి, ప్రొసిడింగ్ అధికారి సంజీవ రావు, డి.వి.ఓ సురేష్, అంబుడ్స్‌మెన్ శ్రీకర్ రెడ్డి, యంపీడీఓ ఆమోష్ బాబు, ఎపిఓలు చంద్రయ్య, సురేంద్ర, సుబ్బరాయుడు, ఇసి ప్రసన్న, పలువురు టెక్నికల్ అసిస్టెంట్‌లు, సిఓలు, ఉపాధి ఫిల్ట్ అసిస్టెంట్‌లు, సామాజీక తనిఖీ బృందం సభ్యులు పాల్గోన్నారు.

## నేటి యువతకు స్వామివివేకానంద జీవితం స్ఫూర్తిదాయకం




**గుడ్లూరు, జనవరి 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో గురువారం సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. నేటి యువతకు స్వామివివేకానంద జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమరసత ఫౌండేషన్ గుడ్లూరు మండల కన్వీనర్ ఎయిర్టెల్ చిన్న, కోకన్వీనర్ నరాల శివ, జలగం అశోక్, గుడ్లూరు మండల బీజేపీ అధ్యక్షులు ఇన్నమురి ప్రమీల, సుధాకర్, అన్నంగి చలపతి, దిలీప్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మిరప పంటలో నల్లతామర పురుగులకు నివారణా చర్యలు



**ఉలవపాడు, జనవరి12, ప్రభాతవార్త:** మిరప పంటలో నల్లతామర పురుగు తొలిచిందని వెంటనే నివారణా చర్యలు చేపట్టాలని ఉలవపాడు ఉద్యాన అధికారి జ్యోతి తెలిపారు. ఎల్ రాజుపాలెంలో మిరప పంటను పరిశీలించారు. ఈ తెగుళ్లకు వెంటనే రైతులు అధికారుల సూచనలు పాటిస్తూ సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వీటి నివారణకు పిప్రోనిల్ లేదా రోజెంట్ వేపనూనెతో కలిపి ఎకరానికి వెయ్యి మి.మి పిచికారీ చేయాలన్నారు. మొక ్క దిగువ భాగంగా, పాదుల మద్య కూడాఈ ద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఎకరా మిరప పంటలో బులుగు, పసుపు, తెలుపు రంగులు కలిగిన జిగురు అట్టలను 15అడుగుల దూరంలో నిలబెడితే పురుగుల నివారణ ఉదృతి తగ్గించుకోవచ్చునని సూచించారు.

## సామాజిక చైతన్యానికి ప్రతీక డాక్టర్ అంబేద్కర్



**కావలి, జనవరి 12 ప్రభాతవార్త:** సామాజిక చైతన్యానికి ప్రతీక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కావలి ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. గురువారం కావలి ఆర్డీవో కార్యాలయంలో అంబేద్కర్ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. అంబేద్కర్ క్యాలెండర్లు ప్రతి పేదవాడి గుండెకు హత్తుకోవాలన్నారు. పేదల పక్షాన నిలబడి న్యాయవాదిగా డాక్టర్ అంబేద్కర్ నిలిచారన్నారు. అంబేద్కర్ న్యాయవాది రూపంలో వున్న 2023 నూతన అంబేద్కర్ క్యాలెండర్‌ను దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తన కష్టార్జితంతో తయారు చేయించి ఉచితంగా అందరికి అందజేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. తీర ప్రాంత గ్రామాలలో ప్రతి ఇంటికి క్యాలెండర్ అందజేయాలని ఆర్డీవో కోరారు. రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పుణ్యం వల్ల తాము ఈ స్థాయికి ఎదిగామన్నారు. ఆయన లేకపోతే ఊహించుకోవడం కష్టంగా వుందన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి, ఆర్డీవో కార్యాలయ ఎవో సూర్యనారాయణసింగ్, విశ్రాంత తహశీల్దార్ శ్రీనివాస్, యానాది సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బాపట్ల సత్యవత్తమ్మ, జిల్లా కార్యదర్శి చౌటూరి వెంకటరత్నం, ముప్పు మోహన్‌రావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మిన్నంటిని బాలయ్యబాబు అభిమానుల సంబరాలు



**వింజమూరు, జనవరి12ప్రభాతవార్త:** నందమూరి నటసింహం, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి సినిమా రిలీజ్‌ను పురస్కరించుకొని గురువారం బాలయ్యబాబు అభిమానుల సంబరాలు మిన్నంటాయి. స్థానిక లక్ష్మీప్రియ థియేటర్ లో భారీ కేక్‌ను బాలయ్యబాబు అభిమానులు ఏర్పాటు చేయగా ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి , కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ కాకర్ల సురేష్ లు హాజరై భారీ కేక్‌ను కట్‌చేసి సంబరాలు చేశారు. అనంతరం సినిమాను తిలకించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాలయ్యబాబు నటించే ప్రతి చిత్రం మంచి సందేశం ఉంటుందన్నారు. గతంలో ఎన్‌టిఆర్‌ను అభిమానించిన అభిమాన సంఘ సభ్యులు నేడు ఆయన తనయుడు బాలయ్యబాబు సినిమాలను కూడా అంతే అభిమానంతో ఆదరిస్తున్నా రన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ దంతులూరి వెంకటేశ్వరరావ్, మాజీ మండల కన్వీనర్ యన్నం రామచంద్రారెడ్డి, ఎంఎస్‌నాయుడు, కాకర్ల వెంకటేశ్వర్లు, కోడూరు నాగిరెడ్డి, గణపం సుదర్శన్‌రెడ్డి, గూడా నరసారెడ్డి, తిరుపతాచారి, బయపురెడ్డి రవి, బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు షేక్ షరీఫ్, మాల్యాద్రి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ



**వింజమూరు, జనవరి12ప్రభాతవార్త:** వింజమూరు మేజర్ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఛైర్మెన్ కాకర్ల సురేష్ నూతన వస్త్రాలను కార్మికులకు అందజేశారు. ఈసందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ పేదవారిని ఆదుకునేందుకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. అందులో భాగంగానే పండుగ సందర్భంగా కార్మికులకు సహాయం చేసేందుకు ఈ కార్యక్రమాని ్న ఏర్పాటు చేశామన్నారు. పంచాయతీ కార్మికులే మనకు ఆరోగ్యదాతలుగా ఉంటారని వారు నిత్యం మనకు పరోక్షంగా సేవలందిస్తూ మన ఆరోగ్యానికి రక్షణగా ఉంటారన్నారు. వారు శ్రమించడం వలనే మనం ప్రశాంతంగా ఉండగలుగుతున్నా మన్నారు. కరోనా సమయంలో డాక్టర్లతోపాటు పారిశుధ్య కార్మికులు కూడా వారి ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించారన్నారు. వారికి ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో యన్నం రామచంద్రారెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, ఉపసర్పంచ్ జయలక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సూరం వినోద్‌రెడ్డి, కాకర్ల వెంకటేశ్వర్లు , గురవయ్య నాయుడు, షేక్ కాలేషా, సుశీల, పంచాయతీ కార్యదర్శి శీనయ్య, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ



**వింజమూరు, జనవరి12ప్రభాతవార్త:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వింజమూరు పంచాయతీ కార్మికులకు సర్పంచ్ సృజన, ఉపసర్పంచ్ జయలక్ష్మిలు తమ సొంత నిధులతో సమకూర్చిన నిత్యావసర సరుకులను అందజేశారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో కార్మికులకు సరుకులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్‌లు మాట్లాడుతూ సంక్రాంతిని సంతోషంగా జరుపుకోవాలని కార్మికులు తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుకోవాలనే ఉద్దేశంతో ఈ చిన్నపాటి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈకార్యక్రమంలో ఎం.రాజారెడ్డి, రేవనూరు శ్రీనివాసులురెడ్డి, ఎన్.రాయుడు, వార్డు సభ్యులు లక్ష్మీనారాయణ, సూరం వినోద్‌రెడ్డి, సుశీల, పంచాయతీ కార్యదర్శి శీనయ్య, కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

## సాభీర్‌ఖాన్‌ను సన్మానించిన టీడీపీ నేతలు



**నెల్లూరు జనవరి 12, ప్రభాతవార్త-వైద్యం:** తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధిగా ఎన్నికైన పఠాన్.సాభీర్‌ఖాన్‌ని గురువారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర పార్టీ జన్ని.రమణయ్య, నెల్లూరు జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కనపర్తి.గంగాధర్, పలువురు పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జన్ని.రమణయ్య మాట్లాడుతూ టీడీపీ పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పార్టీ అనేందుకు సాభీర్‌ఖాన్‌ను వరించిన ఈ పదవే నిదర్శనమని వివరించారు. గత మూడున్నరేళ్ళుగా నిరంతరం అధికారపక్షంపై పోరాడుతూ పార్లమెంటు అధ్యక్షుడు ఏ కార్యక్రమం తలపెట్టినా విజయవంతం అయ్యేందుకు అనునిత్యం కృషి చేశారని, ఈ పదవికి సాభీర్‌ఖాన్ అర్హుడేనని జన్ని కొనియాడారు. ఆయన మరింత బాధ్యతగా వ్యవహరిస్తూ, ప్రతి కార్యకర్త సహకరించి, ఆయన ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సాభీర్‌ఖాన్ ఈ పదవిలో నియమించినందుకు నారా.చంద్రబాబునాయుడు, నారా.లోకేష్, సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, బీద.రవిచంద్ర, అబ్దుల్‌అజీజ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సాభీర్‌ఖాన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించి మరింత బాధ్యతను పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో చెంచయ్య, శివాచారి, వెంకటేశ్వర్లుగౌడ్, వెంకటశేషయ్య, ఇజ్రాయేల్, సత్తార్, సుబ్రమణ్యం, మొఘల్, అస్లామ్, బషీర్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం




**కొడవలూరు జనవరి 12 ప్రభాతవార్త :** కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కలేజీలోనందు గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్ పర్యవేక్షణలో, జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వంచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కుమార్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా జిల్లా యుకవకేంద్ర కన్వీనర్ డాక్టర్ ఎ, మహేందర్‌రెడ్డి మరియు గౌరవఅతిథిగా పినాకిని వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహనరాజ విచ్చేశారు. ముందుగా అయన స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితవిశేషాలను, వారి గోప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. అంతేకాక వివేకానంద రచించిన పుస్తకాలను చదవాలనిహిత పలికారు. వివేకానంద జీవితీన్ని ఆదర్శంగా తీసుకోవాలని మరియు సమాజసేవకు తోర్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుమార్‌బాబు, కళాశాల చైర్మన్ పెనుబల్లి బాబునాయుడు కూడా స్వామివివేకానంద గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పెనుబల్లి కృష్ణచైతన్య, డాక్టర్ జ్యోతి, చంద్రమౌళి, ఎన్ఎస్ఎస్ యూనిట్, కమ్యూనిటి డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్లు డాక్టర్ సుబ్రహ్మణ్యం, నర్మద, అధ్యాపకులు గీత, రమణ, డాక్టర్ రజని, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.

## విజ్ఞాన భారతి సేవలు అభినందనీయం



**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో అంతరించి పోతున్న సంస్కృతి, సాంప్రదాయాలను వెలికి తీసేలా విజ్ఞాన భారతి చేపడుతున్న సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని గ్రామ సర్పంచ్ కె. అమరావతి తెలిపారు. కోవూరు మండలం వేగూరు కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం స్వామి వివేకానంద అపర ధన్వంతరి డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావుల జయంతిల సందర్భంగా విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధనుర్మాసంలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా సంస్కృతి, సాంప్రదాయాల పర్యవేక్షణకు విజ్ఞాన భారతి చేపడుతున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ వేగూరు శాఖ మేనేజర్ డి. ఉదయ్ చంద్, అసిస్టెంట్ మేనేజర్ భార్గవ్, విజ్ఞాన భారతి ప్రాంత కార్యవర్గ సభ్యుడు పూడి వెంకట ప్రసాద్, సుభాషిణిలు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి ఎన్. స్వప్నిక, ద్వితీయ బహుమతి కె. యామిని, వర్షిక, తృతీయ బహుమతి ధనుశ్రీ, లాస్యలు కైవసం చేసుకున్నారు. వీరందరికీ శుభమస్తు షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు.

## గృహ నిర్మాణాల విషయంలో అలసత్వం వద్దు



**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పేదలకు ఇల్లు పథకంలో భాగంగా జగనన్న కాలనీలో జరుగుతున్న నిర్మాణాల విషయంలో అలసత్వం లేకుండా వేగవంతం చేసేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వర్క్ ఇన్స్పెక్టర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులకు ప్రత్యేకంగా అవగాహన పెంచి నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులు కూడా ప్రభుత్వం ఇస్తున్న ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. గృహ నిర్మాణశాఖ ఏఈ భాస్కర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## యువత వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి



**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త** : స్వామి వివేకానంద చూపించిన బాటలో యువత పయనించి ఆయన చెప్పిన విషయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధా కృష్ణారెడ్డి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో గురువారం ఆ మహనీయుని 160 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికాగోలో ఆ మహనీయుడు మాట్లాడిన మాటలు నేటికీ ప్రాచుర్యంలో ఉన్నాయన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజా మాట్లాడుతూ ఆ మహనీయుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, పాఠకులు ఉన్నారు.

## ఈ నెల 14 నుంచి షటిల్ పోటీలు



**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న షిటిల్ కోర్టులో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఈ నెల 14 నుంచి 3 రోజుల పాటు పెద్ది ప్రభావతి మెమోరియల్ కోవూరు, కొడవలూరు, విడవలూరు మండలాల స్థాయిలో షటిల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె. నవీన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డిలు తెలిపారు. గురువారం షటిల్ కోర్టు ప్రాంగణంలో వారు మాట్లాడుతూ మూడు మండలాల స్థాయిలో నిర్వహించే ఈ షటిల్ పోటీలు నాకౌట్ పద్దతిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 10,116లు, మెమెంటో, ద్వితీయ బహుమతి 8,116లు, మెమెంటో, తృతీయ బహుమతి 6,116లు, మెమెంటో , చతుర్థ బహుమతి, 4,116లు, మెమెంటో, పంచమి బహుమతి 2116లు, మెమెంటో అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆటలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు షీల్డులు, మెమెంటోలు అందజేయడం జరుగుతుందన్నారు. మిగతా వివరాల కొరకు 8019480480, 9966366179, 9014736166 అనే నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## గ్రామ వలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**తోటపల్లిగూడూరు, జనవరి 12, ప్రభాతవార్త:** మండలంలో ఖాళీగా ఉన్న గ్రామ వలంటీర్ల పోస్టులకు 18వ తేదీ లోగా వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో హేమలత తెలియజేశారు. దరఖాస్తుదారులు తమ వయస్సు 18 పూర్తిగా నిండి 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణులై ఉండాలన్నారు. 19న దరఖాస్తులు పరిశీలించి ఎంపిక చేస్తారని తెలిపారు. మండలంలోని మాచర్లవారిపాళెం 14 వలంటీరు పోస్టులు ఎస్టీ జనరల్‌కు కేటాయించారు. పాపిరెడ్డిపాళెంకు 18 జనరల్ కేటగిరి, మాచర్లవారిపాళెంకు 7 ఎస్సీ జనరల్‌కు, నరుకూరు 7 బీసీ జనరల్‌కు, చింతో 5 ఎస్సీ జనరల్‌కు కేటాయించడం జరిగిందన్నారు.

## ఎస్పీని విమర్శించే అర్హత ఎంఎస్ రాజుకు లేదు



**నెల్లూరుటౌన్, జనవరి 12, ప్రభాతవార్త:** మాదిగలను దోచుకునే మాదిగల కుల ద్రోహి అయిన అనంతపురం జిల్లాకు చెందిన ఎంఎస్ రాజుకు నెల్లూరు జిల్లా ఎస్పీని విమర్శించే స్థాయి, అర్హత లేదని సీమాంధ్ర ఎమ్మార్పీయస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పందిటి సుబ్బయ్య అన్నారు. గురువారం నెల్లూరు నగరం కొండయ్యపాళెం గేటు సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, తాను ఎస్సీ నాయకుడని చెప్పుకుంటూ దళారీ పాత్ర పోషించుకుంటూ మాదిగలను దోచుకునే నీవు జిల్లా ఎస్పీ గురించి ఆరోపిస్తావా, నీతి నిజాయితీకి మారు పేరు ఎస్పీ అని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఏమైనప్పటికీ దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, ఈ దాడులను అరికట్టేందుకు నీవు ఎప్పుడైనా ఉద్యమాలు చేశావా, మాదిగ జాతి ఉన్నతికి పాటు పడినావా అని ప్రశ్నించారు. దళిత మాదిగ నేత కృష్ణపై దాడి జరిగితే కనీసం పరామర్శించలేదు. అలాంటిది నీకు జిల్లాలోకి అడుగు పెట్టే నైతిక హక్కు కూడా లేదన్నారు. నెల్లూరు జిల్లా ఎస్పీని విమర్శించే అర్హత లేదని, ఇకపై ఇలాంటివి పునరావృతం అయితే తాట తీస్తామని హెచ్చరించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి మంత్రి కిషోర్‌బాబు పేరు చెప్పుకుని మాదిగ యువతకు ప్రలోభాలు పెట్టి ఉద్యోగాలు, రాయితీ రుణాలు ఇప్పిస్తామని చెప్పి యువత నుంచి పెద్ద ఎత్తున ముడుపులు వసూలు చేసుకుని దిగమింగిన ఫలితంగా మంత్రి బర్తరఫ్‌కు కారణమయ్యారని ఆ పాపం నీది కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బి.వెంకట్రావు, పి.వెంకటరమణయ్య, కోటి, కనికేశ్వరరావు, సుధాకర్, తాటిపర్తి రఘు, జె.శ్రీనివాసులు, సాల్మన్, ప్రసాద్, అలీ, శేషాద్రి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 160 వ జయంతి




**బుచ్చి జనవరి 12 ప్రభాతవార్త** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ బుచ్చిరెడ్డిపాళెం శాఖ ఆధ్వర్యంలో డిఎల్ఎన్ఆర్ కళాశాల సమీపంలో స్వామి వివేకానంద 160 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం ఏబివిపి విభాగ్ కన్వీనర్ బోయిన వినయ్ మాట్లాడుతు భారతదేశ ఆణిముత్యం, యువతకు స్ఫూర్తి ప్రధాన స్వామి వివేకానంద అని కొనియాడారు. స్వామి వివేకానంద 39 సంవత్సరాలు జీవించినప్పటికి భారతదేశం సంస్కృతిని, ఖ్యాతిని ప్రపంచవ్యాపంగా చాటిచెప్పినటువంటి వ్యక్తి అని వారు కొనియాడారు. వివేకానందుడి కలలు సాకారాం చేసే దిశగా విద్యార్దులు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాగ్ కన్వీనర్ బి. వినయ్, జి .సురేష్, దాడిశెట్టి గంగాదర్, విద్యార్దులు పాల్గోన్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



**కందుకూరు, జనవరి12, ప్రభాతవార్త** కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మరోసారి టిడిపి ఇన్‌చార్జి తన దాణగుణాన్ని చాటుకున్నారు. కార్యకర్తలకు భరోసా అందిస్తూ వారికి తోడ్పాటు అందిస్తున్నారు. కందుకూరు మండలం విక్కిరాలపేట గ్రామానికిచెందిన ఈశ రమేష్ ఇటీవల కూలీ పనులకు వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. విషయంతెలుసుకున్న ఇంటూరి నాగేశ్వరరావు గురువారం రమేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబానికి పార్టీ ఎల్లవేళ్లలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రమేష్ కుమారుడు వినోద్‌కు 20వేలరూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నాదెళ్ల వెంకట సుబ్బారావు, మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య, గంగవరపు రవి, కొత్తపల్లి సుధాకర్ తదితరులు ఉన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**కందుకూరు, జనవరి12, ప్రభాతవార్త** మెప్మా ఆధ్వర్యంలో కందుకూరు మున్సిపల్ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. ఈ ప్రదర్శనను మున్సిపల్ అధికారులు తిలకించారు. ముగ్గులతో అలంకరించి మెపా్మ ఆర్పీలు సంక్రాంతి సంబరాలను కార్యాలయ ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గులను సందర్శించినమున్సిపల్ కమీషనర్ మనోహర్, డిఈ శ్రీనివాస్‌మూర్తి, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాసులు, మేనేజర్ ఇంగపాల్, సిఈవో అరుణకుమారి తదితరులు ఉన్నారు.

## కావలి ఎమ్మెల్యేతో అభివృద్ధి సంక్షేమంపై చర్చించిన డీసీఎమ్మెస్



కొడవలూరు జనవరి 12 ప్రభాతవార్త: కావిలి నియోజకవర్గం శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రెడ్డిని కావలిపట్టణంలోని వారి నివాసం నందు గురువారం నెల్లూరు డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు కలసి శాలువాలో సత్కరించి, పూల మొక్కను అందించారు. అనంతరం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చించుకున్నారు.

## పాతవెల్లంటి యువతకు క్రికెట్ కిట్



**నెల్లూరు జనవరి 12, ప్రభాతవార్త-వైద్యం** పాతవెల్లంటి గ్రామ యువత కోరిక మేరకు వారిని ప్రోత్స హించేందుకు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ వారి కోసం క్రికెట్ కిట్‌ను, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ జలదంకి.సుధాకర్ చేత యువతకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని అబ్దుల్‌అజీజ్ ఆకాంక్షించినట్లు జలదంకి తెలిపారు. యువత క్రీడల్లో రాణించి అజీజ్ నమ్మకాన్ని నిలబెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రమేష్‌చౌదరి, ఎర్రయ్య, సురేష్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి ఆ గ్రామ యువత పాల్గొన్నారు.

## శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియ స్కూల్‌లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**బుచ్చి జనవరి 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం సామాజిక సమరసతా వేదిక ఆద్వర్యంలో స్వామి వివేకానంద 160 వ జయంతి కార్యక్రమాన్ని శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమంలో వేదిక నగర గౌరవాద్యక్షులు పణిత వెంకటరమణయ్య అద్యక్షత వహించారు. ముందుగా స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతు దేశానికి, యువతకు స్వామి వివేకానంద ఆశాకిరణమని వారి బోధనలతో యువతను చైతన్య వంతులు చేశారని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్, నరసింహమూర్తి, కార్యదర్శులు శరత్, అవార్డు గ్రహీత గండికోట సుధీర్‌కుమార్, కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి, యానాదయ్య, సుబ్బారావు పాల్గోన్నారు.

## స్వామి వివేకానంద బాటలో అందరు పయనించాలి




కావలి, జనవరి 12 ప్రభాతవార్త స్వామి వివేకా నంద ఆశయాల బాటలో యువత పయనిం చా లని కావలి రెడ్‌క్రాస్ బాధ్యులు పిలుపునిచ్చారు. వివేకా నంద జయంతిని పురస్కరించుకొని గురువారం కావలి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హిం చారు. వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు ల ర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాప కురాలు మధు రాంతకం నళిని, రెడ్‌క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్, రెడ్‌క్రాస్ యోగా కేంద్రం కన్వీనర్ కె.హరినారపరెడ్డి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు దామిశెట్టి సుధీర్‌నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, ఎ.వి.హనుమకుమార్, ఒరుగంటి వెంకటేశ్వర్లు, లోకేశ్వరరెడ్డి, యం.జమున, ఎన్.ప్రణీత్ తదితరులు పా ల్గొని మాట్లాడారు. ప్రపంచాన్నే మార్చివేయగల సత్తా యువతకు వుందన్న విషయాన్ని స్వామి వివేకానంద చాటిచెప్పారన్నారు. నిర్వీర్యమైన భారతీయ యు వతను స్వామి వివేకానంద మేలుకోల్పి భారతీయ సం స్కృతి, విశిష్టతలను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీ యుడు అన్నారు. ఆనాటి స్వాతంత్ర సమర యోధులకు వివేకానంద బోధనలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయ న్నారు. వివేకానంద స్ఫూర్తిని యువత కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం సేవియర్స్, లైవ్స్ బ్లడ్ వరల్డ్, అమ్మ సేవా ఫౌండేషన్, కలాం ట్రస్ట్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శకుడు స్వామి వివేకానంద




**కావలి, జనవరి 12 ప్రభాతవార్త** స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శకుడు అని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్, రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్‌నాయుడు తెలిపారు. కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో వివేకానంద జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడారు. భారత దేశ ఖ్యాతిని, సంస్కృతి, సంప్రదాయ విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన ఆదర్శవంతుడు స్వామి వివేకానంద అని తెలిపారు. మరికొన్ని శతాబ్దాల పాటు యువతకు వివేకానందుని స్ఫూర్తి కొనసాగుతుందన్నారు. డిబిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ టి.వి.రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గాదిరెడ్డి రమేష్‌బాబు, రెడ్‌క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్, అధ్యాపకురాలు శ్రీలత, డిబిఎస్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక బలంతో భారతదేశ విధిని మార్చిన స్వామి వివేకానంద



**కావలి, జనవరి 12 ప్రభాతవార్త** ఆధ్యాత్మిక బలం ద్వారా భారతదేశ విధిని మార్చగలరని స్వామి వివే కానంద దృడంగా విశ్వసించారని బిజెపి నేతలు తెలిపారు. బిజెపి కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరి గాయి. కావలి పట్టణ ఆర్టీసి కూడలిలో వున్న వివే కానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింతా రంగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పరుసు వెంకటేశ్వర్లు, మాజీ పట్టణ అధ్యక్షులు బెల్లంకొండ మాల్యాద్రి, పట్టణ మాజీ అధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవి, ఉపాధ్యక్షులు కోడూరు మురళి, పట్టణ కార్య దర్శి లింగారెడ్డి ప్రసాద్‌రెడ్డి, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షులు తూమాటి తిరుపతి స్వామి, మహిళా మోర్చ పట్టణ అధ్యక్షురాలు కామినేని ఉదయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి చేజర్ల స్వప్న, తదితరులు పాల్గొని మా ట్లాడారు. స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా యువత నడవాలన్నారు.













## 2024లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు



**కలువాయి జనవరి 12 ప్రభాతవార్త** వైసిపి పాలనలో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు విమర్శించారు. గురువారం మండలంలోని పెన్నబద్వేల్, వెంకటరెడ్డిపల్లి గ్రామాలలో " ఇదేం ఖర్మ రా ష్ట్రానికి " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలువాయి మండల ఇన్చార్జి రాఘవరెడ్డి ఆ పార్టీ మండలాద్యక్షులు వెంకటేశ్వర్లునాయుడు మాట్లాడుతు ప్రజలు సైకో పాలనపట్ల విసిగిపోయారని అన్నారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తద్యమని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయమని వారు జోస్యం చెప్పారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజలతో ప్రభుత్వ విధానాల గురించి ప్రజల వద్ద అభిప్రాయ సేకరణ చేశారు. ఈకార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యాక్షులు మండల ఇన్చార్జి కొండ్లపూడి రాఘవరెడ్డి, పార్టీ మండలాద ్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు, క్లష్టర్-2 ఇన్చార్జి చల్లా విజయ్‌బాస్కర్‌రెడ్డి, ఎస్‌సిసెల్ మండలాద్యక్షులు సూరిపోగు నరసింహులు, బూత్ కన్వీనర్ వింజం మల్లికార్జున, బొల్లు సుదర్శన్, కలువాయి టౌన్ అద్యక్షులు చిల్లకూరు ప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.













## జాతీయస్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారునికి అభినందన



**నెల్లూరు, జనవరి12 ప్రభాతవార్త-విద్య** ఇటీవల విశాఖపట్నంలోజరిగిన అంతర్ జిల్లాల సీనియర్ ఫుట్‌బాల్ పురుషుల విభాగంలో నెల్లూరు ఫుట్ బాల్ జట్టుకు ప్రాతినిత్యం వహించిన అబ్బూరి వెంకటసాయి ఉత్తమ ప్రతిభ కనపరిచి జాతీ యస్థాయిలో ఎంపికైయ్యారు. అలాగే కేరళలో జరిగిన 76వ సీనియర్ నేషనల్ ఫుట్ బాల్ చాంపియన్‌షిప్‌లో సైతం పాల్గొని సత్తా చాటారు. ఈ సందర్భంగా జిల్లాఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్య క్ష, కార్యదర్శులు మేనకూరు సీతారామిరెడ్డి, నెల్లూరు దీపక్‌రాజ్‌లు పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నగరానికి చెందిన వెంకటసాయి జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో రాణించటం గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎబికండ్రికలో కొనసాగిన గడపగడపకు మన ప్రభుత్వం

**బిట్రగుంట, జనవరి 12 ప్రభాతవార్త** బోగోలు మండలం అనంతబొట్లవారికండ్రిక పంచాయతీలోని గురవారెడ్డిపాళెం గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి చేపట్టిన ఈ కార్యక్రమాన్ని 75 రోజులలో ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలోనూ ఏ శాసనసభ్యుడు కూడా ప్రతి ఇంటికి వెళ్లి మీకు ఏమి అందుతున్నాయి, ఇంకా మీకేమి కావాలి అని అడిగిన దాఖలాలు లేవన్నారు. గ్రామాలలో తాము చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పథకాలు అందడంతో అనూహ్య స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు మద్దిబోయిన వీంరఘు, ఎంపిటిసి సభ్యులు ఎ.కె.సుం దర్‌రాజ్, గ్రామ సర్పంచ్ బత్తల శ్రీనివాసులు, ఎండివో ఆర్.గోవిందరావు, బిట్రగుంట ఎస్ఐ చినబలరామయ్య, పార్టీ నేతలు, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.




## గోవిందయ్యకు నివాళులర్పించిన బీద రవిచంద్ర



**నెల్లూరు జనవరి 12, ప్రభాతవార్త- వైద్యం** ఇటీవల కాలంలో స్వర్గ స్థులైన గౌడ కులస్తుల ఆరాధ్యుడు కోసూరు. గోవింద య్యగౌడ్ దశ దిన ఖర్మకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద. రవిచంద్ర నగరంలోని డైకస్ రోడ్డులో ఉన్న ఆయన నివాసానికి గురువారం హాజరైయ్యారు. ఈ సందర్భంగా గోవిందయ్య చిత్రపటానికి పూలమా లవేసి, పూలుచల్లి ఘనంగా నివాళు లర్పించారు. ఈ తరుణంలో గోవిందయ్య కులస్థులకు ఆయన చేసిన సేవల ను, వేలాదిమంది విద్యార్థులకు అండగా నిలిచారని రవిచంద్ర గుర్తుచేశారు. గోవిందయ్య గౌడ్‌కుటుంబానికి ఆ దేవుడు మనోధైర్యం అందించాలని కోరుకుంటూ వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

## సమస్యలు తెలుసుకునేందుకే గడపగడపకు వస్తున్నాం



**గుడ్లూరు, జనవరి 12, ప్రభాతవార్త** ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కా రించేందుకే గడపగడపకు వస్తున్నామని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ అన్నారు. గురువారం మండలంలోని నాయుడుపాలెం సచివాలయం పరిధిలోని మొగుళ్లూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్ళి స్థానిక ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి ముంగిటకే పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ప్రజల మద్దతు పూర్తిగా ఉందని అన్నారు. పేదల జీవితాల్లో నవరత్నాల పథకాలు వెలుగులు నింపాయని అన్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ఇంటి ముంగిటకే పాలన అందిస్తూ ప్రజలకు.. ప్రభుత్వం ద్వారా ఏ పని జరగాలన్నా ప్రజలు తమ పనులు మానుకుని, వ్యయ ప్రయాసలకు లోనుకాకుండా ఉండేందుకు ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను నియమించారని అన్నారు. అదే మాదిరిగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటీర్లను వాటికి అనుసంధానం చేసి ప్రజలకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికు ప్రజలు పూర్తిగా అండగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు కొమ్మూరి కనకారావు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి లబ్దిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్తకు స్పందన.. ఇసుక బస్తాల ఏర్పాటు



**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :** కోవూరులోని పీటర్‌సన్ కాలువ సైడ్ గోడ ధ్వంసమైన విషయమై ఈ నెల 4వ తేది ప్రమాదం జరిగితే కానీ స్పందించరా అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. ఈ మేరకు ఆ ప్రాంతంలో ప్రమాద నివారణకు గానూ ఇసుక బస్తాలు ఏర్పాటు చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో సచివాలయ కన్వీనర్లు బాధ్యతగా పనిచేయాలి

**గుడ్లూరు, జనవరి 12, ప్రభాతవార్త** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సచివాలయ కన్వీనర్లు వాలంటీర్లతో కలసి పనిచేయాలని, ఇది ఒక బాధ్యతగా తీసుకుని కన్వీనర్లు పనిచేయాలని చెప్పారు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన గుడ్లూరులో మండల సచివాలయ కన్వీనర్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలనను మరింత మెరుగు పరిచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ కన్వీనర్లను ఏర్పాటు చేయ డం జరుగుతుందన్నారు. సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు సమన్వయంతో పని చేయాలని అన్నారు. సచివాలయ కన్వీ నర్లు, వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









## సోమిరెడ్డి ఉడత బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు



**వెంకటాచలం, జనవరి 12, ప్రభాత వార్త:** సోమిరెడ్డి బెదిరింపులకు భయ పడే ప్రసక్తే లేదని, రోజు రోజుకు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి, జగన్మోహన్‌రెడ్డి నాయకత్వానికి మద్దతు పెరుగుతుంటే తెలుగుదేశం పార్టీ మాత్రం కృంగి కృశించి చుకుపోతుందని మంత్రి కాకాణి గోవర్ధ న్‌రెడ్డి తెలిపారు. వెంకటాచలం మండలంలోని వడ్డిపాళెం గ్రామం నుంచి దాదాపు 100 కుటుంబాలు వైఎస్ఆర్ పార్టీలో మంత్రి కాకాణి సమక్షంలో పా ర్టీలో చేరారు. సోమిరెడ్డి వెంకటాచలం సభకు సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రజలు రాకపోవడంతో నెల్లూరు నుంచి తరలించడం సిగ్గుచేటన్నారు. నెల్లూరు పెట్రోలు బంకులో ర్యాలీగా వస్తున్న బైకులను పోలీసులు ప్రశ్నించడంతో వెంకటాచలం టీడీపీ కార్యక్రమానికి వెళుతున్నామని తెలపడంతో బైక్ ర్యాలీకి అనుమతులు లేవని పోలీసులు తెలపడంతో దానిని కూడా రాజకీయం చేసుకుని మంత్రి కాకాణి మీద మాటా ్లడడం సిగ్గుచేటన్నారు. సోమిరెడ్డి సభకు జనం లేక వెలవెలబోతుంటే చుట్టుప ్కల జిల్లా నుంచి జనాలను తీసుకొచ్చి పార్టీలో చేరినట్లు పబ్లిసిటీ చేయించుకోవడం ఆయనకే తగునన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ సర్వేపల్లి నియోజకవర్గంలో భూస్థాపితం కావడం ఖాయమని జోస్యం చెప్పారు. పార్టీలో చేరిన వారికి ఎప్పుడూ పార్టీ గుర్తింపు ఉంటుందని, పాత వారిని, కొత్తవారిని అందరినీ కలుసుకుని పార్టీ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. గడప గడపకు వెళ్లిన ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, కనుపూరు సర్పంచు నాటకం శ్రీనివాసులు, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి మండల వెంకటశేషయ్య, మండలంలోని వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## డ్రోన్ పరికరంతో పిచికారీపై అవగాహనా సదస్సు

**తోటపల్లిగూడూరు, జనవరి 12, ప్రభాతవార్త:** మండలంలోని వరిగొండ పంచాయతీలో గురువారం డ్రోన్ పరికరంతో పిచికారీపై అవగాహనా సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రైతాంగానికి ఇ క్రాప్ నమోదుపై, నానో యూరియా వినియోగంపై, పురుగుమందుల పిచికారీ డ్రోన్ పరిక రంతో వినియోగాల గురించి జిల్లా వ్యవసాయాధికారి రాజు, ఏడీఏ రాజ్ కుమార్, ఇఫ్కో జిల్లా అధికారి నారాయణ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసూన, వీఏఏ సుమంత్, రైతులు పాల్గొన్నారు.